aglasem.com

FOR KARNATAKA CLASS 10 PREPARATION

# Karnataka SSLC Model Question Paper 2027 for Telugu First Language (Paper 3) Key Answers

| EXAM | YEAR | TYPE | SUBJECT |
| --- | --- | --- | --- |
| Karnataka Class 10 | 2027 | Answer Key | Telugu |

# KARNATAKA SCHOOL EXAMINATION AND ASSESSMENT BOARD

**MALLESHWARAM, BENGALURU-560003**

**2025-26 S.S.L..C MODEL ANSWER PAPER-III**

**SUBJECT : FIRST LANGUAGE – TELUGU**

**SUBJECT CODE : 04-L**

**MAXIMUM MARKS : 100** **TIME : 3 HOURSE 15 MINIUTES**

**CCE-RF/RR/PF/PR**

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | | |

**I.** సరియైన జవాబును ఎన్నుకొని రాయడం. **6 × 1 = 6**

1. (ఎ) సవర్ణదీర్ఘ సంధి
2. (సి) ద్వంద్వ సమాసం
3. (బి) ఉత్తరం
4. (ఎ) చతుర్థీ
5. (డి) యణ్ణులు
6. (బి) విమానము

**II. కింది వాటికి పద సంబంధాలను రాయడం:** **4 × 1 = 4**

7. పనిని తెలుపును
8. నీరు
9. అసాధ్యము
10. విద్దె, విద్దియ

**III. కింది ప్రశ్నలకు ఒక వాక్యములో జవాబులు రాయడం:** **7 × 1 = 7**

11. రామాయణంలో ఆనెగొందిని కిష్కింద అని పిలిచేవారు.
12. చీకట్లే కోకిలలై కూసినపుడు మధుమాసం అవతరిస్తుంది.
13. సర్వ సద్గుణములలో శ్రేష్టమైనది మితవ్యయం.
14. మొట్టమొదటి భారతీయ విమాన చోదకుడు జె.ఆర్.డి. టాటా.
15. లక్ష్మీ మిత్తల్ ఇనుప కర్మాగారాధినేత.
16. యువత మీద సమాజం ఆశలు నిలుపుకొన్నది.
17. ఈ ప్రపంచంలో నిస్స్వార్థ జీవులు తల్లిదండ్రులు.

**IV. కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయడం:** **10 × 2 = 20**

18. శరీరమును పోషించునది ఆహారము. శరీరము యొక్క సక్రమ పోషణమునకు ఎట్టి ఆహారము ఎంత అవసరమో తెలుసుకొని అట్టి ఆహారమును మాత్రమే భుజించుటం మానవుని కర్తవ్యము. అమితాహారము అనారోగ్యహేతువు. మితాహారి మేధావంతుడగును.
19. ఒకే విధమైన పని గానుగ ఎద్దులాగా గతి ఉన్నా ప్రగతి లేనట్లు సాగిపోతూ ఉండాలి. అందుకు నెలనెలా కచ్చితమైన జీతం అందుతుంటుంది. పై వాళ్ళ సూచనలమేరకు తన ఆలోచనలతో పని లేకుండా ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా ఉద్యోగి జీవితం సాగిపోతుంటుంది.

20. హేతువాదానికి ఆలంబనగా సాహిత్యం నడవాలంటారు యువకులు. హేతువాదం పేరిట భౌతిక సత్యాన్ని మాత్రమే ఆవిష్కరించటంతో కళాధర్మం నశిస్తోంది.

21. సామెతలు రెండు రకాలు. అవి 1 జనప్రియ సామెతలు, 2. గ్రంథస్థ సామెతలు.

22. వృద్ధ మాతాపితలు ఉన్న ఇల్లు నిండుకుండలా పాలవెళ్ళిలా, వారి బోసి నవ్వుల ఆశీస్సులతో మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లు తుందనడంలో సందేహం లేదు.

23. సంస్కృతము తెలుంగుగను, తెలుగును సంస్కృతముగను చేయగల సమర్థతగల చతురమతి. ఆశువు నందును కరము మేటి, శైవ, వైష్ణవ పురాణావళి నానార్థములను తనకు కరతలా మలకములు అని రామ లింగడు అన్నాడు.

24. బ్రహ్మదేవుని పుత్రిక అయిన పంపాదేవి ప్రతి దినము ఈ కొలనులో స్నానము చేసి, తపస్సు చేయడం వల్ల ఆ కొలనుకి పంపా సరోవరం అనే పేరు వచ్చింది.

25. దట్టమైన వెంట్రుకల కొప్పుల వంటి చీకట్లు కలకాలం అందాలు చిందించాలి. నల్ల కలువల లాగా ప్రకాశించే చీకట్లు సరస్సులలో వ్యాపించాలి. నీలి మేఘాలలాగా ఆకాశంలో వ్యాపించే చీకటి ఆకాశంలో విహరించాలి. యువతి కనుపాపలాంటి చీకటి ఎదలో ప్రేమను కురిపించాలి. చీకట్లే కురులై, ప్రవాహాలై, పరుగులెత్తాలి. పూవులై, దండలై, భూమి అంతటా నిండి మానవులకు మోహాన్ని కలిగించాలి.

26. నీవు మహా పరాక్రమవంతులైన కుమారులను కన్న క్షత్రియ మాతవు. పాండురాజుగారి దేవేరివి. ఇదంతా చూస్తూవుంటే ఒక కనికట్టు ఇంద్రజాలంగా కనబడుతోందని తల్లితో కర్ణుడు అన్నాడు.

27. మమకారం పార్యభాగమును రచించినది పిల్లల మర్రి పిన వీరభద్రుడు, ఆయన జైమిని భారతం, శృంగార శాకుంతలం రచించారు.

**V. కింది కవుల కాలము, బిరుదము మరియు రచనాదులను తెల్పండి.** **$2 \times 3 = 6$**

28. రచయితపేరు : దేవుల పల్లి రామానుజరావు

కాలము : 1917 – 1993

రచనలు : పచ్చతోరణం, నవ్యకవితా నీరాజనం, వ్యాస మంజూష మొ।।

జన్మస్థలం : వరంగల్లు

విశేషాంశాలు : వారు గోల్కొండ పత్రికా సంపాదకులు.

29. కవి పేరు : ఎఱ్ఱా ప్రెగ్గడ

కాలము : 14వ శతాబ్దము వారు.

రచనలు : భారతారణ్య పర్వశేషం, రామాయణం, హరివంశం, నృశింహ పురాణం మొ।।

బిరుదులు : శంభుదాసుడు, ప్రబంధ పరమేశ్వరుడు.

విశేషాంశాలు : ప్రోలయ వేమారెడ్డి ఆస్థాన కవి.

**VI. కింది పద్యపాదమునకు గణవిభజన చేసియతిని గుర్తించి, ఏ పద్యపాదమో తెలుపుడం $1 \times 3 = 3$**

30.

| భ | ర | న | భ | భ | ర | వ |
|---|---|---|---|---|---|---|
| U ।। | U । U | । ।। | U । ।। | U । । | U । U | । U |
| క మ్మని | స్వప్నమం | ద వ లె | కాం చి తి | నిన్ మ ది | ప్రొద్దు చీ | క టుల్ |

లక్షణాలు:

1. ఈ పాదమునందు వరుసగా భ,ర,న,భ,భ,ర,వ అను గణములున్నవి.
2. ప్రతి పాదమునందు 20 అక్షరములు గలవు.
3. 1-10 వ అక్షరములకు యతి మైత్రికలదు
4. ప్రాస నియమము కలదు.
5. పై పాదము ఉత్పలమాలకు చెందిన వృత్త పద్యము.
6. నాలుగు పాదములుండను.

**VII. కింది వాక్యమునందలి అలంకారమును వివరించడం.** **1 × 3 = 3**

31. ఈ వాక్యము ఉపమాలంకారానికి చెందినది.

1. ఉపమేయం : జానకి
2. ఉపమానం : కోకిల
3. ఉపమావాచకం : లా
4. సమానధర్మం : అందంగా పాడింది.

ఉపమానోపమేయములకు మనోహరమైన పోలికను వర్ణించి చెప్పుట వలన ఉపమాలంకారమగును.

**VII. కింది సామెతలలో ఒక దానిని వివరించడం.** **1 × 3 = 3**

32. నిర్వచనం : సామెత 'సామ్యత' అను పదం నుంచి పుట్టింది. ఒక జాతి సంస్కృతికి అద్దం పట్టేవే సామెతలు. సామెత అనగా ఒక పిండితార్థాన్ని కొద్ది మాటల్లో చెప్పడం. చెప్పదలుచుకున్న భావాల్ని, అభిప్రాయాల్ని, సంక్షిప్తంగా, సూటిగా శ్రోత మనస్సుకు హత్తుకునేటట్లు చెప్పడంలో సామెతలకు సాటి అయినది మరొకటి లేదు.

ఉదా: అనువుగాని చోట అధికుల మనరాదు

వివరణ : తన ప్రాంతములో ఏమి చేసినా జరుగుతుంది. అదే వేరే ప్రాంతములో చెలాయించడాని వీలు కాదు అనే సందర్భంలో ఈ సామెతను చెప్తారు.

(లేదా)

నిర్వచనం : సామెత 'సామ్యత' అను పదం నుంచి పుట్టింది ఒక జాతి సంస్కృతికి అద్దం పట్టేవే సామెతలు. సామెత అనగా ఒక పిండితార్థాన్ని కొద్ది మాటల్లో చెప్పడం. చెప్పదలుచుకున్న భావాల్ని, అభిప్రాయాల్ని, సంక్షిప్తంగా, సూటిగా శ్రోత మనస్సుకు హత్తుకునేటట్లు చెప్పడంలో సామెతలకు సాటి అయినది మరొకటి లేదు.

ఉదా: దాసుని తప్పు దండముతో సరి

వివరణ : సేవకుడు తాను చేసిన తప్పును తెలుసుకొని క్షమించమని కోరే సందర్భంలో ఈ సామెతను ఉపయోగిస్తారు.

**VIII. కింది సందర్భములను వివరించడం.** **6 × 3 = 18**

33. గట్టిగా గొల్వ రాఘవుడుండగంటి.

పరిచయం : పై వాక్యాన్ని గోన బుద్ధారెడ్డి రంచించిన 'త్రిజటా స్వప్నం' పాఠంలోనిది.

సందర్భం : త్రిజట రాక్షస స్త్రీలతో పలుకుతున్న సందర్భంలోనిది.

వివరణ : శ్రీరామచంద్రుడు సీతాదేవివి ఏనుగుపై నెక్కించుకొని పోవటాన్ని చూశాను. బ్రహ్మాది దేవతలు కొల్వగా శ్రీరాముడు పట్టాభిషిక్తుడైనట్లు చూశాను అని పలుకుటయే దీని భావం.

34. పరిచయం : పై వాక్యాన్ని పింగళి సూరన రచించిన విన్నపం పాఠంలోనిది.

సందర్భం : వజ్రనాభుడు ఇంద్రునితో పలికిన సందర్భంలోనిది.

వివరణ : వజ్రనాభుడు ఒక నాడు సైన్యంతో పాటు నా మందిర ద్వారము దగ్గరకు వచ్చారు. నీతో పనివుంది. మాట్లాడాలని లోనికి పంపించాడని ఇంద్రుడు కృష్ణునితో అన్నాడు.

35. పరిచయం : పై వాక్యాన్ని పిల్లల మర్రి పినవీరభద్రుడు రచించిన మమకారం పాఠంలోనిది.

సందర్భం : శకుంతల మునులతో పలికిన సందర్భం

వివరణ : శకుంతల అత్తవారింటికి వెళ్ళేటప్పుడు తనను పెంచిన తండ్రిపై మమకారాన్ని తెంచుకోలేక మళ్ళీ మళ్ళీ వెనక్కి పెరుగెత్తుకొని వెళ్ళి తండ్రి కడుపులో తలపెట్టుకొని కౌగిలించుకొని అక్కడ మునులతో తన తండ్రిని జాగ్రత్తగా చూచుకోమని పలుకుటయే దీని భావం.

36. పరిచయం : పై వాక్యం కల్పనా చావ్లా పాఠంలోనిది

సందర్భం : కల్పనా చావ్లా గూర్చి పాఠకులకు తెలుపుతున్న సందర్భంలోనిది

వివరణ: ప్రప్రథమ భారతీయ విమాన చోదకుడైన జె.ఆర్.డి టాటా కల్పనకు స్ఫూర్తిదాయకం. ఆయన పయనించిన విమానాన్ని తొలిసారిగా చూచినపుడు ఆమె భావోద్వేగం వర్ణనాతీతం.

37. పరిచయం : పై వాక్యం డా।। చంద్రశేఖర కంబార పాఠంలోనిది.

సందర్భం : డా।।చంద్రశేఖర కంబార గారి గూర్చి వివరిస్తున్న సందర్భంలోనిది

వివరణ: బెంగళూరు విశ్వవిద్యాలయంలో దాదాపు రెండున్న దశాబ్దాల పాటు ఆచార్యపదవిని నిర్వహించారు. ఈ సందర్భంలోనే వారి సాహితీ జీవన స్రవంతి విస్తృతమైంది.

38. పరిచయం : పై వాక్యాన్ని డా।। అంతటి నరసింహం రాసిన భువన విజయం పాఠంలోనిది.

సందర్భం : అప్పాజీ రాయలుతో పలికిన సందర్భంలోనిది.

వివరణ : నిన్ననే గదా మనము గజపతులనోడించి వచ్చితిమి! ఆ గజపతుల కుతంత్రములనుండి తప్పించుకొను మీ ప్రతిభా విశేషమేగదా అని అప్పాజీతో రాయలు అనగా ప్రభువును గోరంతలు కొండంతలు చేయుచున్నారని అప్పాజీ అన్నారు.

**X. కింది పద్యానికి సారాంశాన్ని రాయడం.** **1 × 4 = 4**

39. ఎద్దులు తోలెడివేళ రైతు ఈశ్వర స్వరూపుడు. విత్తనాలు చల్లునపుడు బ్రహ్మ, పంటకుప్పలు వేయువేళ మహా విష్ణువు అయిన రైతు ఒక్కడే ఆ త్రిమూర్తుల రూపాలను పొందాడు.

**XI. కింది పద్యమును పాదభంగం లేకుండా రాయడం.** **1 × 4 = 4**

40. ఆపదలందు ధైర్యగుణ మంచిత సంపదలందు దాల్మియున్

భూపసభాంతరాళమున బుష్క ల–వాక్చతురత్వ, మాజి బా

హాపటు శక్తియున్, యశమునం దనురక్తియు విద్యయందు వాం

ఛా పరివృద్ధియున్, బ్రకృతి సిద్ధగుణంబులు సజ్జ నాళికిన్

(లేదా)

ఆకాశంబును భూమియున్ పుటలు రెండందెల్ల నీ శక్తియున్

నీ కారుణ్యము నీ మహత్వమును నీ నేర్పాదిగా నన్నియున్

నీకుఱ్ఱల్ చదువంగ వ్రాసితిని తండ్రీ! భావ గర్భంబుగా

నా కేమర్థముగాదు నేర్పవె, యవంతా భక్తచింతామణీ!

**XII. కింది వానిలో ఏవేని రెండు ప్రశ్నలకు ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయడం.** **$2 \times 4 = 8$**

41. అడవిలో గడ్డిమేస్తున్న అవును చంపడానికి పులి వస్తుంది. అప్పుడు ఆవు నా బిడ్డకు పాలిచ్చి వస్తాను అనిచెప్పి దానికి మాటిచ్చి పులి అనుమతి తీసుకుని దూడకు పాలివ్వడానికి వెళ్తుంది.

తల్లి లేని తన బిడ్డడు ఎలా కష్టాలను ఎదుర్కొంటాడోనని ఆ ధేనువు తన బిడ్డను పిలిచి ఓ నాయనా! నిన్ను కని ఇన్ని దినాలుగా పాలిచ్చి పెంచాను. నీకు నాకు ఋణం తీరిపోయింది. ఇకపై నన్నెప్పుడు గుర్తుకు తెచ్చుకోకు. నాపై ఆశ వదులుకో. పొలంలో ఒంటరిగా తిరగాడ వద్దు. ఇంటికి తొందరగా రమ్ము. పొడిచే గోవుల వెంబడి పోవద్దు. గుంపులో కలబడవద్దు. నూతల దరుల్లోను, లోతైన చోట్ల ఎంత లేతగడ్డి ఉన్నా ఆశతో దాన్ని మేయడానికి వెళ్ళవద్దు. అపాయకరమైన జీవులున్న నీటిని తాగటానికి వెళ్ళకు. తామర తూడులోని దారం, గడ్డి పోచ, దూది భూమిపై ఎగిసిన ధూళి ఎంతో తేలిక అలాగే తల్లి లేని బిడ్డడన్న చాలా తేలిక అని హితవచనాలు చెప్పింది.

(లేదా)

42. అడవిలో గడ్డిమేస్తున్న ఆవును చంపడానికి పులి వస్తుంది. అప్పుడు ఆవు నా బిడ్డకు పాలిచ్చి వస్తాను అని చెప్పి దానికి మాటిచ్చి పులి దగ్గర అనుమతి తీసుకొని దూడకు పాలిస్తూ ఇలా ఆలోచిస్తుంది. తాను పులికి ఆహారమైతే తల్లి లేని తన బిడ్డడు ఎలా కష్టాలను ఎదుర్కొంటాడోనని అనుకొని ఆ ధేనువు తన బిడ్డను పిలిచి, ఈ నాయనా!

నిన్నుకని ఇన్ని దినాలుగా పాలిచ్చి పెంచాను, నీకు నాకు ఈ దినంతో ఋణ తీరిపోయింది. ఇకపై నన్నెప్పుడూ గుర్తుకు తెచ్చుకోకు. నాపై ఆశలు వదులుకో. పాలంలో ఒంటరిగా తిరగాడవద్దు. ఇంటికి తొందరగా రమ్ము. పొడిచే గోవుల వెంబడి వెళ్ళవద్దు. గుంపులో దూరి కలబడ వద్దు అని ఆవు దూడకు కొన్ని హిత వచనాలు చెప్పింది.

తల్లి మాటలు విని దూడ అమ్మా! ఇది యేమి? ఇలా మాట్లాడుతున్నావు అని అడగగా ఆవు తనకు పులికి మధ్య జరిగిన వృత్తాంతాన్ని దూడకు చెప్పింది అది విని దూడ బాధ పడి కన్నీటి ధారతో గడగడావణికింది. అమ్మా! నీవెక్కడికి పోతావు? నన్ను వదిలి పులికి ఆహారంగా వెళ్తావా! సరే నీవు లేని ఈ బ్రతుకు నాకెందుకు అని వాపోయింది. అప్పుడు ఆవు దూడకు తన చల్లని మాటలతో నచ్చజెప్పి దూడను అక్కడే ఉండేలా చేసి, పులికి ఆహారంగా ఆవు అడవికి వెళ్ళింది.

42. గంగలో బడిన భీముడు నాగలోకము చేరినాడు. అక్కడ కొన్ని విషనాగములు భీముని కాటువేసినవి. ఆ కాటు వలన నతని యుదరములోని విషయు విఱిగి పోయినది. భీముడు బంధములు ద్రెంపుకొన్నాడు. ఇంతలో ఆర్యకుడను నాగముఖ్యుడచటికి వచ్చినాడు. అతడు కుంతి తండ్రియైన శూరసేనుని తాత అతడు భీము ననెక్కువగా నాదరించి సర్వ విషహరమును బలకరమును నైన రస మొకటి యిచ్చి త్రావించినాడు. నాగరాజయిన వాసుకి భీమునకు రత్నరాసులు బహుమతిగా నొసగి పంపించినాడు.

భీముడు సుఖముగా నిల్లు చేరుకొని జరిగిన కథయంతయు నన్నకు చెప్పినాడు. యదిష్ఠిరుడీ సంగతి యెవరికిని తెలుపవలదన్నాడు. భీముడార్యకదత్త రస మహిమ చేత నాగాయుత బలుడైనాడు.

దుర్యోధనుడు చేసిన మహాపకారము మరుత్సుతునకి విధముగా మహోపకారమైనది. అదృష్టవంతుల కాపదలును సంపదలుగానే పరిణమించును గదా!

(లేదా)

ధృతరాష్ట్రుడు సోదరునియందలి ఆదరాభిమానమూల చేత పాండవులను తనయింటనే యుంచుకొని తన బిడ్డలతో సమానముగా ప్రేమించి పోషించుచు విద్యాబుద్ధులు నేర్పించుచున్నాడు.

పాండుకుమారులు మంచి తెలివితేటలు గలవారు. సహజముగనే వినీతులు. పైగా తండ్రియండ తప్పిన వారగుట చేతను ఉన్నది పరగృహము గావునను అణగి మణగి మెలగుచు తాతగారికిని పెద్ద తండ్రిగారికిని దక్కిన పెద్దలకును విధేయులై చుట్టాలకు తలలోని నాల్కలై అందఱి మన్ననలకును భాజనములైనారు.

ధుర్యోధనాదుల కది యొప్పలేదు. వారు మహారాజు బిడ్డల మన్న దిమాకుగలవారు.

అందువలన పెద్ద – పిన్న యంతరువులను అంతగా పాటించు వారు గారు వారికి పాండవులు జ్ఞాతులు గదా! జ్ఞాతిత్వమే విరోధహేతువై యుండగా పైపెచ్చువారు తమ యింట తమ కంటెను మిన్నగా మన్ననలందుచున్నారు. అది యెట్లు సహ్యమగును? గతిమాలి మా పంచను బడియున్న యీ నిర్భాగ్యులకింత మన్ననయా? అన్న భావము కౌరవులకేర్పడినది. దానికి తోడు చదువు సంధ్యలయందును సాము గరిడీల యందును తమ కంటే వారు మేలుచేయిగా మెట్టుకు మెట్టెక్కి పోవు చుండుట మఱింత ఈర్ష్యకు హేతువైనది.

**XIII. కింది గద్యాన్ని చదివి దిగువ యిచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులు రాయడం.**

$$1 \times 4 = 4\,(2+2)$$

43. అ) ఇసుక తుఫానులు అగ్ని పర్వతాల ప్రేలడం కార్చిచ్చు వల్ల వాతావరణం కలుషితమవుతుంది.

ఆ) వృక్షాల పెంపకం క్షీణించి పోతున్న అటవీ సంపదను కాపాడడం, వన్యమృగ సంరక్షణ, ఉద్యానవనములు, పచ్చిక మైదానముల సంఖ్య పెరగాలి. పట్టణాల పెరుగుదలను అరికట్టాలి.

**XIV. కింది వానిలో ఒకదానికి లేఖ రాయడం.** **1 × 5 = 5**

స్థలం, తేది, సంబోధన – 1 మా

విషయానికి – 2 మా

ముగింపు – 1 మా

చిరునామ – 1 మా

**మొత్తము – 5 మా**

44. మీ వీధిలో పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించమని కోరుతూ మన్సిపల్ శాఖాధికారిగారికి లేఖ వ్రాయుము.

దొడ్డబళ్ళాపుర,
15.12.2025.

మున్సిపల్ ఆరోగ్యశాఖాధికారి గారికి నమస్కరించి మోహన్ వ్రాయు నిన్నపము.

అయ్యా,

నేను కరణ గారి వీధిలో నివాసం ఉంటున్నాను మా వీధిలో ఎక్కడ చూసినా చెత్త దుమ్ము మురికి ప్రత్యక్షమవుతాయి. చెత్త పారెయ్యడానికి చెత్త కుండీలు లేవు. ముకిరి నీరు కాలువలు నిండిపోయి రోడ్డుమీదే ప్రవహిస్తుంది. ఇక దుర్గంధం చెప్పడానికి వీలులేదు. ఆ మురికి వల్ల దోమల బాధకూడా ఎక్కువైంది. దీనివల్ల మలేరియా సోకే ప్రమాదముంది. కాబట్టి మా వీధి పారిశుధ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవల్సిందిగా ప్రార్థిస్తున్నాను

ఇట్లు
తమ విధేయుడు
వి.ఎస్. మోహన్

చిరునామా:
ఆరోగ్యశాఖాధికారి గారు,
పురపాలక సంఘ కార్యాలయం,
దొడ్డబళ్ళాపుర,
బెంగళూరు (గ్రామాంగర జిల్లా).

(లేదా)

ఇటీవల మీ పాఠశాలలో జరుపుకున్న బాలల దినోత్సవాన్ని వివరిస్తూ నీ మిత్రునికి లేఖ వ్రాయుము.

శివాజినగర్,

23.11.2025.

ప్రియమైన మిత్రుడు ఉదయ్‌కు, నీ మిత్రుడు విద్యాధర్ వ్రాయు ఉత్తరము నేను క్షేమం. నీవు క్షేమమని తలుస్తున్నాను.

ముఖ్యంగా వ్రాయు ఉత్తరము ఏమనగా ఇటీవల మా పాఠశాలలో నవంబర్ 14వ నెహ్రూగారి జయంతి సందర్భంగా మా పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నాము. ముందుగా మా పాఠశాల ఆవరణ, తరగతి గదులు శుభ్రపరుచుకున్నాము. పాఠశాల ఆవరణ అంతా రంగు రంగుల కాగితాలతో అలంకరించుకున్నాము. ఆ నాటి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్షేత్ర శిక్షణాధికారిగారు విచ్చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగారి అధ్యక్షత కార్యక్రమం నిర్వహించడమైనది. నెహ్రూగారి చిత్రపటానికి విద్యాధికారిగారు పూలమాల వేసి సభను ప్రారంభించారు. నెహ్రూగారు పిల్లల కోసం చేసిన అభివృద్ధిని గూర్చి వివరించారు. పాఠశాల ఉపాధ్యాయులు తమ ప్రసంగంలో అనేక విషయాలను గూర్చి మాట్లాడారు. జాతీయగీతముతో ఆనాటి కార్యక్రమం ముగిసింది. అనంతర మిఠాయిలు పంపకం చేశారు. నీవు కుడా మీ పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవాన్ని లేఖ ద్వాతా తెలియ జేయగలవు.

ఇట్లు

చిరునామ

★★★★★★★★★★,

★★★★★★★★★★,

★★★★★★★★★★,

★★★★★★★★★★.

నీ ప్రియ మిత్రుడు

విద్యాధర్,

ప్రభుత్వ తెలుగు ఉన్నత పాఠశాల,

శివాజి నగర్,

బెంగళూరు.

**XV. కింది వానిలో ఒక దానికి 15 వాక్యాలకు మించకుండా వ్యాసమును రాయడం. 1 × 5 = 5**

45. వాతావరణ కాలుష్యం

1. ఉపోద్ఘాతము: మనము నివసించు మానవులేగాక గాలి, నీరు చెట్లూ మొదలైనవి నెలకొని ఉన్నాయి. ఈ మొత్తాన్ని వాతావరనం లేదా పరిసరం అని అంటారు మనము ఎల్లప్పుడు చక్కని ఆరోగ్యంతో వీటిపై చక్కని అవగాహన కలిగి ఉండాలి. ఇట్లు అవగాహన కలికి ఉంటేనే పర్యవరణ సృహ అంటారు. పరిసరాల సహత్వంలో స్థాయికి మించిన హానికరమైన పదార్థాల చేరిక వలన కాలుష్యం ఏర్పడుతుంది. ఈ భూమి పై ఉండు చక్కని వాతాహరణం పరిస్థితులు కలుషితం కావడాన్నే వాతావరణ కాలుష్యం అని అంటారు. ప్రస్తుత ఈ ఆధునిక యుగంలో మనం పేర్చేగాలి, త్రాగే నీరు, నివసించే స్థలం, ఇవన్నీ కలుషితమై రోజు రోజుకు మన ఆరోగ్యాన్ని హరిస్తూ ఆయుష్యును తగ్గిస్తున్నాయి. ఈ కాలుష్యాలు 4 రకాలు అవి 1. వాయుకాలుష్యం, 2. జలకాలుష్యం, 3. ధ్వని కాలుష్యం, 4. పెరుగుతున్న జనాభా వలన కాలుష్యం.

2. వాయు కాలుష్యం : మనం ఎంతటి సౌకర్యవంత జీవితం గడుపుతున్నామో మనం ఉదయం పూట రెండుగంటలపాటు పీల్చేగాలి తప్పు మిగిలిన గాలంతా విషతుల్యమే. ప్యాక్టరీలు, వాహనాలు, వదిలే పొగ బొగు, పంట చెరుకు చెత్తా చెదారం కాల్చడం వలన వెలువడు పొగ వలన తెల్లవారింది మొదలు రాత్రి వరకు వాతావరణ కాలుష్యం అవుతుంది. వాయుకాలుష్యం వలన ఎముకలకు మూత్రపిండాలకు అనేక రోగాలు రావచ్చు.

3. జలకాలుష్యం నేడు మన భారతదేశంలోని ముఖ్యమైన 14 నుదులతో పాటు అనేక ఉపనదులు సరస్సులు, చెరువులు లేవుతమైన కాలుష్యానికి గురి ఆగుచున్నది ప్యాక్టీరీల నుండి వెలువడే మళినాలు విషపదార్థాలు అనేకం నీటిలో కలవడం వలన నేడు జలకాలుష్యం అనేది జరుగుతుంది. పుస్తకం ప్రజలలో ఎక్కువ మంది నీటి కాలుష్యం వలనే బాధలు అనుభవిస్తూ ఉన్నారు. దీని వలన మనకు కలరా టైపాయిడ్, మలేరియా మరియు డయేరియ వ్యాధులు వస్తాయి:

4. ధ్వనికాలుష్యం : ధ్వని కాలుష్యం అన్నది నేడు పెద్ద పెద్ద పట్టణాలలో తీవ్రతరం జరుగుచున్నది. మోటరు వాహనాలు, విమానాలు, రైళ్ళు లౌడ్ స్పీకర్లు జనాల

ఆరుపులు మొదలైన వాటి వలన మనకు చెవుడు, జ్ఞాపకశక్తి తగ్గిపోవుట, ఏకాగ్రత లోపించుట, తలనొప్పి, జీర్ణశక్తి తగ్గుట, రక్తపోటు, గుండెదడ వంటి, జబ్బులు వస్తాయి.

5. పెరుగుతున్న జనాభా వలన కాలుష్యం : నేడు అదనపు కారణం తప్పిన జనాభా వాతావరణా కాలుష్యానికి ప్రధాన కారణం. నేడు పెరుగుతున్నట్లుగా భవిష్యత్తులో కూడా పెరిగితే ఈ జనాభా పెరుగుదల ఇట్లానే ఉంటే మనకు ఇబ్బందులు ఇంకా ఎక్కువ ఎదురవుతాయి. ఈ కాలుష్యం వలన మనకు కనీస సౌకర్యం కొరత ప్రమాణ స్థాయిపడిపోవుట. నిరుద్యోగం వంటి సమస్యలు తలెత్తుతాయి.

కాలుష్యం నివారణా మార్గాలు : వాతావరణం మనకు రక్షణ కవచము వంటిది. కాబట్టి చక్కని ఆరోగ్యం అందరికి కావలెనన్న పర్యావరణం నివారణకు తగిన చర్యలు చేపట్టాయి. వాహనాల పొగను తగ్గించాలి. నీరు కలుషితం కాకుండా చెరువులు బావులలో క్లోరిన్ వంటి క్రిమి సంహారక మందులు కలపాలి. చెట్లు విస్తారంగా నాటి సాధ్యమైనంతవరకు భూమి పచ్చ పచ్చగా ఉండేటట్లు చూడాలి. దంపతులైనవారు విధిగా కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించాలి. అందరూ కూడా మనరక్షణే జనరక్షణ అన్న సూక్తిని మరువరాదు.

చెట్లు పెంచితే క్షేమం
నరికితే క్షామం
వృక్షో రక్షతి రక్షితః

(లేదా)

వార్తా పత్రికలు

1. నిర్వచనం : వార్తా అనగా సమాచారము. ప్రపంచమునందరలి వివిధ దేశ విదేశములలో జరుగుతున్న వింతను విశేషాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయు పత్రికలను వార్తాపత్రికలని అంటారు. వ్తాలను ఇంగ్లీషులో న్యూష్

(NEWS) అంటారు. North, East, West, South నుండి సేకరించిన విషయాలను న్యూష్ అంటారు.

2. వ్యాస విషయము : మొదటి సారిగా ఈ వార్త పత్రిక అనునది 'వెనీస్' నగరము నందు ప్రారంభించబడింది. పూర్వం వార్తలను ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశమనకు తెలియజేయును. చిలుకలు ద్వారా వార్తలను పంపేవారు. ఆధునిక కాలమున విజ్ఞాన శాస్త్రమును అభివృద్ధి చెందడంవలన కాగితమును అచ్చు పత్రములు వలన కనగొనబడుట వలన వార్త సంస్థలు నెలకొల్పబడినవి. తరువాత క్రైస్తువుల మత ప్రచారకులు సమాచార దర్పణం అను పత్రిక శ్రీరాజారామ్ మోహన్‌రాయ్‌గారు ''కౌముది'' అను పత్రికను స్థాపించారు. నేడు ఈ నాడు, ఆంధ్రజ్యోతి ఆంధ్రభూమి, ఇండియాటుడే, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, వంటి పత్రికలను ఎన్నో పత్రికలు ముద్రించబడుతుంది. బహుళ ప్రచారం నొందుచున్నది.

3. ప్రయోజనాలు : ఈ వార్త పత్రికల వలన మనకు ఎన్నో ప్రయోజనాలు కలవు

   1. నితా వసర వస్తువులు ధరలు పెరుగుట, లేదా తగ్గుట అనునది మనకు ఎప్పటికప్పుడు తెలియజేయుచుండును.
   2. విజ్ఞానం పెంపొందించును,
   3. ప్రపంచలోని వివిధ దేశాలలో వింతలు విశేషాలు మనకు తెలియజేయును.
   4. ప్రజలు అభిప్రాయం ప్రభుత్వమునకు ప్రభుత్వ విధానాలు ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియచుండను.

4. ముగింపు : పత్రికలలో ప్రచురింపబడు విషయమును రాజకీయములకు అతీతముగా ప్రజలకు మేలుచేయుచుండవలెను. మానవులు బహుళ ప్రయోజన కారి అయిన ఇట్టి వార్త పత్రికలను ప్రభ్వుత్వం వారు ఎప్పటికప్పుడు ప్రోత్సహించు చుండవలెను.

◘◘◘◘◘◘